ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 20.06.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఏడుగురు సభ్యుల అమెరికా కాంగ్రెస్ ప్రతినిధుల బృందం ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని కలుసుకుంది.
2. 2024 - 25 సార్వత్రిక బడ్జెట్ కు ముందస్తుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు కొత్త ఢిల్లీ లో నిర్వహించిన తమ రెండవ విడత సంప్రదింపుల సమావేశంలో ప్రముఖ ఆర్థిక, క్యాపిటల్ మార్కెట్ నిపుణులతో చర్చలు జరిపారు.
3. బొగ్గు క్షేత్రాల నిర్వహణపై బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు కొత్త ఢిల్లీలో ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
4. మాజీ సైనికులకు రక్షణ శాఖ రేపు హిండన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో జాబ్ మేళా నిర్వహిస్తుంది.

మోదీ కాంగ్రేసేషనల్

ఏడుగురు సభ్యుల అమెరికా కాంగ్రెస్ ప్రతినిధుల బృందం  ఈరోజు కొత్త డిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని కలుసుకుంది.  కాంగ్రెస్ సభ విదేశీ వ్యవహారాల కమిటీ చైర్మన్ మైకేల్ మెక్ కాల్ నేతృత్వంలోని ఈ బృందం లో నాన్సీ పేలోసీ, గ్రెగరీ మీక్స్ , మేరియన్ సెట్టె మిల్లర్, అమ్రిష్ బాబూలాల్ తదితరులు ఉన్నారు. వరుసగా మూడోసారి ప్రధానమంత్రి అయిన నరేంద్రమోదీకి వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగడం పట్ల వారు అభినందనలు తెలిపారు. భారత్ అమెరికాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భౌగౌళిక భాగస్వామ్యం అన్ని రంగాల్లో మరింత బలోపేతం కావాలని ఆకాక్షించారు.                                   ఎన్ఎస్డి

**REV. NIRMALA- PRE BUDGET**

2024 - 25 సార్వత్రిక బడ్జెట్ కు ముందస్తుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు కొత్త ఢిల్లీ లో నిర్వహించిన  తమ రెండవ విడత సంప్రదింపుల సమావేశంలో  ప్రముఖ ఆర్థిక, క్యాపిటల్ మార్కెట్ నిపుణులతో చర్చలు జరిపారు. అలాగే మూడవ విడత సమావేశాన్ని పారిశ్రామిక వేత్తలతో నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖసహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక శాఖ కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, ఆర్థిక సేవలు, కార్పొరేట్ వ్యవహారాల శాఖల కార్యదర్శులు, ముఖ్య ఆర్థిక సలహాదారు మొదలైన వారు పాల్గొన్నారు. కాగా.. నిన్న మొదటి విడత బడ్జెట్  ముందస్తు సంప్రదింపులను ప్రముఖ ఆర్థిక వేత్తలతో నిర్వహించిన సంగతి తెలిసిందే.

ఎన్ ఎస్ డి

**PRESIDENT-DIVYANG STUDENTS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు కొత్త ఢిల్లీలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జాతీయ దివ్యాంగుల విద్యా సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. సంస్థలో ఇతర సదుపాయాలను పరిశీలించి రోగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. దివ్యాంగుల పట్ల ప్రదర్శించే శ్రద్ధాసక్తులను బట్టి దేశపు ప్రగతి అర్థమవుతుందని అన్నారు. ఈ శిక్షణా సంస్థతో ముడిపడి సహాయ సహకారాలను అందిస్తున్న అందరి కృషిని ద్రౌపది ముర్ము అభినందించారు.

ఎన్ ఎస్ డి

కోల్ మినిస్టర్

బొగ్గు క్షేత్రాల నిర్వహణపై బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు కొత్త ఢిల్లీలో ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పు శాఖలతోనూ ఇతర సంబంధిత సంస్థలతోనూ సమన్వయం తో వ్యవహరించి సాధ్యమైనంత త్వరగా బొగ్గు క్షేత్రాలు కార్యకలాపాలు చేపట్టేలా చూడాలని అధికారులకు సూచించారు బొగ్గు రంగంలో బొగ్గు దిగుమతులు తగ్గించి ఆత్మ నిర్భరత సాధనకు వీలుగా ఎక్కువ ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. బొగ్గు శాఖ ఇప్పటి వరకు

575 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం కలిగిన 161 బొగ్గు గనులను వేలం ద్వారా కేటాయించింది. ఎన్ ఎస్ డి

## WHEAT-AVAILABILITY

దేశంలో అవసరమైనంత గోధుమ నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. గోధుమ ధరలను దగ్గరగా కనిపెట్టి చూడాలని ధరల స్థిరీకరణకోసం అవసరమైన విధానాన్ని అమలు చేయాలని సూచించింది. కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు నిర్వహించిన మంత్రుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలను సమీక్షించాలని సూచించారు. ఈ సంవత్సరం రబీ సీజన్ లో ఈ నెల 18 తేదీ వరకు 266 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమను సేకరించినట్లు కేంద్ర వినియోగదారు, ఆహార ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత సంవత్సరంలో ఈ సేకరణ 262 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది.

ఎన్ ఎస్ డి

## DEFENCE JOB FAIR

**మాజీ సైనికులకు** రక్షణ శాఖ రేపు హిండన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో జాబ్ మేళా నిర్వహిస్తుంది. మాజీ సైనికులకు మరో సారి ఉద్యోగ అవకాశం కల్పించడం ఈ మేళా ఉద్దేశ్యం దేశంలోని త్రివిధ దళాల మాజీ ఉద్యోగులు ఈ మేళాలో పాల్గొనడానికి అర్హులు కాగా.. డైరెక్టరేట్ జనరల్ రీ సెటిల్మెంట్ నిర్వహించే ఈ ఈ మేళాలో దాదాపు 40 కార్పోరేట్ సంస్థలు పాల్గొని వివిధ రంగాలలో మాజీ

సైనికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. ఉదయం 7 గంటలనుంచి 10 గంటలవరకు మాజీ సైనికులు రిజిస్ట్రేషన్ చేసుకోలసి ఉంటుంది. తమ గుర్తింపు కార్డుతో పాటు ఐదు కాపీల బయోడేటా, ఫోటోలు, తదితర పత్రాలను వెంట తీసుకువెళ్ళాల్సి వుంటుంది.

ఎన్ ఎస్ డి

**MALDIVES - YOGA DAY**

మాల్దీవుల్లోని భారత హై కమీషన్ ఈరోజు పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాల్దీవుల ప్రజలు, భారతీయ యోగాభ్యసకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హై కమీషనర్ మును మహావర్ మాల్దీవుల అధ్యక్షులకు పంపిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సందేశం గురించి చెప్పారు. ప్రపంచ పురోగతికి భారత దేశం చేసే కృషిని పునరుద్ఘాటించారు.

ఎన్ ఎస్ డి

ఎస్సి – నీట్

నీట్ అండర్ గ్రాడ్యుయేషన్ పేపర్ లీకేజీ ఆరోపణలపై దేశంలోని వివిధ ఉన్నత న్యాయస్థానాల్లో ఉన్న కేసుల విచారణపై సుప్రీంకోర్టు స్టే విధించింది. జాతీయ అర్హత పరీక్ష ఎన్ టి ఎ దాఖలు చేసిన బదిలీ అభ్యర్ధనపై జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని సెలవుకాల ధర్మాసనం  నోటీసులు జారీ చేస్తూ ఈ కేసు తదుపరి విచారణ తేదీ నిర్ణయించే  వరకు హైకోర్టుల్లో విచారణపై  స్టే విధించారు. సుప్రీంకోర్టులో గత వారం బదిలీ అభ్యర్ధన పై నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా

హై కోర్టులు నీట్ పరీక్షలో అవకతవకలపై అభ్యర్ధనలు స్వీకరిస్తూనే ఉన్నాయని ఎన్ టి ఏ తరుపు న్యాయవాది నివేదించారు. ఈ బదిలీ పిటిషన్లపై ఇతర అభ్యర్ధనలపై జులై 8న వాదనలు వింటామని ధర్మాసనం తెలిపింది.

ఎన్ ఎస్ డి

BJP- RAHUL -NEET

నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని విమర్శించడం పై బిజెపి తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. కొత్తఢిల్లీలో ఈరోజు పార్టీ ప్రతినిధి సుదాన్షు త్రివేదీ మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ నీట్ అంశంపై రాజకీయాలు చేస్తున్నారనీ, లక్షలాది మంది విద్యార్ధుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని విమర్శించారు. నీట్ పరీక్ష అంశంపై ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా వుందని చెప్పారు. విద్యార్ధులకు ఎటువంటి నష్టం జరగకుండా చూస్తామన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని సుదాన్షు త్రివేది తెలిపారు. రాజస్థాన్ లో అశోక్ గెహ్లోట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పేపర్ లీకేజీ కి పుట్టినిల్లు అని , బిజెపి మరోక నేత షెజాద్ పూనావాలా ఆరోపించారు. తమ ప్రభుత్వంలో జరిగిన లీకేజీ కేసు గురించి రాహుల్ గాంధీ ఒక్కమాట మాట్లాడట్లేదని అన్నారు.

భట్టి

తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలోని గనులను వేలంవేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభ్యంతరం వ్యక్తం చేసారు. ఖమ్మం లో జరిగిన విలేకరుల

సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ , బిజెపి  నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా చర్యలు చేపట్టాయని విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణి సంస్థలో ఉన్న 42 వేల మంది ఉద్యోగులు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు ఇబ్బంది పడతారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో  నలబై గనులలో బొగ్గు వెలికితీస్తున్నారని ఐతే 22 గనుల్లో బొగ్గు నిల్వలు తరిగిపోయి 2032, 33 నాటికి మూత పడే పరిస్థితి ఉందని భట్టి విక్రమార్క చెప్పారు. ఆ తర్వాత సింగరేణి సంస్థ కొత్త గనులను చేపట్టివలసి వుందని తెలిపారు. లోగడ  బీఆర్ఎస్ ఎంపీలు గనులు, ఖనిజాల అభివృద్ధి, క్రమబద్దీకరణ బిల్లును సమర్ధించారని,  ఇప్పుడు అదే పార్టీ సింగరేణి సంస్థ భవిష్యత్ పై ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. బొగ్గు గనులను సింగరేణికి నేరుగా కేటాయించేందుకు అవసరమైతే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని భట్టి విక్రమార్క  ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేసారు.

పిటిసి ఖమ్మం